పరంగల్ తాలూకా తమ్మడపల్లి గ్రామ కమ్యూనిస్టుశాఖ మహాసభ ఈ నెల 17 న శ్రీ మారేపల్లి సోమయ్య అధ్యక్షతన జరిగింది.

సభా ప్రారంభానికి ముందు మృతనీయుల సంస్మరణార్థం ఒక నిమిషంపాటు సదస్సులు మౌనం పాటించారు.

ఈ మహాసభకు తాలూకా సమితి సభ్యులు శ్రీయుతులు కె. రాజమల్లు, యం. మహబూబ్ అలీ హాజరై రాష్ట్రసమితి నిర్ణయాలను వివరించారు.

తదనంతరం గ్రామశాఖ కార్యకలాపాలపైన కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికపై చర్చ జరిగింది.

వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతంగా నిర్మించాలని ఈ వర్షలలో పాల్గొన్న పలువురు సభ్యులు ఉద్ఘాటించారు.

ప్రజాసంఘాల నిర్మాణాన్ని పటిష్టపరచం చేయాలని ఈ మహాసభ నిర్ణయం గైకొన్నది.

తదనంతరం జరిగిన ఎన్నికలలో శాఖ కార్యదర్శిగా శ్రీ యం. మల్లయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ అనెపు దుర్గయ్య, కమిటీ సభ్యులుగా, శ్రీయుతులు మారేపల్లి ఎల్లయ్య, మారేపల్లి సోమయ్య, అన్నెపు దుర్గయ్య, రంగు నర్సయ్య, లోకని ఎల్లయ్య, పొలుచెర్ల నరసయ్య, కూరవాటి రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

రాజోలు తాలూకాలో వర్షాభావం

రాజోలు, సెప్టెంబరు 24

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకాలో వర్షాలులేక వరిచేలు దెబ్బతింటున్నాయి. పంటకాల్వ చివరనున్న విశ్వేశ్వరాయపురం, గూడవల్లి, కత్తిపుడి, చింతలపేలాపిగూడాలలో పంటల ఎకరాలు వరిపైరు నీరులేక దెబ్బతింది. ఇంకా వర్షాలు పడకపోతే, పంటలు పూర్తిగా దెబ్బతిని పోతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

(వి. వి.)

శ్రీనగర్ లో అగ్ని ప్రమాదం

శ్రీనగర్, సెప్టెంబరు 23

నేటి అర్ధరాత్రి శ్రీనగర్‌లోని మైసుమా బజార్‌లో సంభవించిన అగ్నిప్రమాదానికి దాదాపు 50 విశాల గృహాలు, దుకాణాలు భస్మీపటలమయ్యాయి.

ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయం

గోవా విలీనీకరణ సమస్యపై శ్రీమతి ఇందిరాగాంధి

పాంజిమ్, సెప్టెంబరు 24

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ఒక పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ "ఏ ప్రజాస్వామ్య దేశమూ ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చెయ్యదు" అన్నారు.

గోవా మహారాష్ట్రలో విలీనం కావాలని గత జనవరిలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వ్యక్తం కాబడినది. కాబట్టి, ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ ప్రభుత్వం అమలుజరపాలని ఆమె అన్నారు.

"ఒకసారి ప్రజాభిప్రాయం అడిగినపుడు తప్పక దానికి కట్టుబడివుండాలి," అని ఆమె అన్నారు.

కేంద్రంనుండి తమకు తగిన సహాయం రావడంలేదని గోవా ఆరోపించిందనీ అడిగిన ప్రశ్నకు శ్రీమతి గాంధి "ప్రతి రాష్ట్రానికి న్యాయసమ్మతమైన కోర్కెలు చాలా వున్నాయి. అయితే కేంద్రప్రభుత్వానికి గల వనరులు పరిమితమైనవి మాత్రమే. అందువల్ల వాటికి న్యాయం కలగటంలేదు గత సంవత్సరపు వర్షాభావంవల్ల ఆహార పరిస్థితి చింత దారుణంగా తయారవటం వల్ల కేంద్రం తమకు సహాయపడటంలేదని చాలా రాష్ట్రాలు ఆరోపించాయి" అని అన్నారు.

ఇటీవలి చైనా దాడి జరిగిన తరువాత ప్రభుత్వం యింకా ఇబ్బందిపాటులు జరుగుతాయని భావిస్తున్నదా అన్న ప్రశ్నకు, ఇటీవలి దాడి కేవలం స్థానికమైనదనీ, అయితే చైనాను గురించి నేను మేమే చెప్పలేమనీ, వారి సద్దతులు చాలా విచిత్రమైనవనీ ఆమె అన్నారు.

కొంకణి భాషకు ప్రభుత్వ ప్రతిపత్తి లభిస్తుందా అన్న ప్రశ్నకు ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తుందని ఆమె అన్నారు.

తన రెండు రోజుల గోవా పర్యటనను ముగించుకుని శ్రీమతి గాంధి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

దేశాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు ప్రపంచ శాంతికి భంగకరం

శ్రీ దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

అభివృద్ధి చెందిన దేశాలకూ, అభివృద్ధి చెందనున్న దేశాలకూ మధ్య పెరుగుతున్న తేడాను అరికట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా వుందని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

ఇది జరగకపోయినట్లయితే ప్రపంచంలో శాంతి కాపాడబడదనీ, అభివృద్ధిచెందిన దేశాలమీద ఒత్తిడి తగ్గదనీ ఆయన అన్నాడు.

జాంకోర్‌లో మూడు రోజులపాటు జరుగనున్న దూర ప్రాచ్య అభివృద్ధి చెందిన దేశాల వ్యాపార మంత్రుల సమావేశంలో పాల్గొనటానికి బయలుదేరుతూ పాలం విమానాశ్రయంలో ఈయన పత్రికల వారితో పై విషయం చెప్పారు.

అభివృద్ధి చెందనున్న దేశాలనుండి ముడి సరుకులను దిగుమతి చేసుకుంటున్న అభివృద్ధి చెందిన దేశాలు దిగుమతులపెరుగుతున్న సుంకాలను తొలగించాలనీ, అప్పులు సహాయం చేయటంలో కొంత కాంతం చూపించాలనీ ఆయన అన్నారు.

దేశంలో 80 లక్షల టన్నుల ధాన్యాల సేకరణకు

వ్యవసాయ పదార్థాల ధరల సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

ఈ సంవత్సరం జాతీయ సేకరణ వస్తువులు, ఇతర ధాన్యాలు 80 లక్షల టన్నుల వరకూ చేయాలనీ, 20 లక్షల టన్నులనుండి 30 లక్షల టన్నుల వరకూ ఆహార ధాన్యాల నిల్వలు ఏర్పరచాలనీ వ్యవసాయ పదార్థాల ధరల సంఘం చేసిన సిఫార్సులలో పేర్కొంది.

1967.68 ఖరీఫ్ దినుసుల ధరల విధానాన్ని గురించి ఈ సంఘం ఈ సిఫార్సులను చేసింది.

దేశం మొత్తంపై ఉత్పత్తి దారులపై రుసుములను లెవీలను విధించాలనికూడా ఈ సంఘం సూచించింది. ఉత్పత్తిదార్లపై లెవీ ధరలు, వివిధ రాష్ట్రాలలో ధాన్య సేకరణ ధరల జాబితాను నేడు సంఘం తన నివేదికలో ప్రకటించింది.

సంఘం చేసిన సిఫార్సులు ఇక్కడి సెప్టెంబరు 26,27 తేదీలలో జరిగే ముఖ్యమంత్రుల ఆహార మంత్రుల సమావేశంలో చర్చింపబడగలవని తెలుస్తోంది.

ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి 8 కోట్ల నుండి 10 కోట్ల వరకు వుండగలదనీ ఇతర దేశాలనుండి ఆహార దిగుమతులు తగ్గించబడాలనీ సంఘం సిఫార్సులో సూచించింది.

ఒరిస్సాలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

కటక్, సెప్టెంబరు 23

ఒరిస్సాలోని బలాంగీర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపిన విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జి జరిపి, బాష్పవాయువు ప్రయోగించారు.

విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రవేశించి, సామగ్రిని ధ్వంసం చేశారని అధికారులు ఆరోపిస్తున్నారు.

పుదుచ్చేరి రేడియో కేంద్రం ప్రారంభం

పుదుచ్చేరి, సెప్టెంబరు 23

పుదుచ్చేరిలో రేడియో స్టేషన్ ఈరోజు తన ప్రసారాలను ప్రారంభించింది. పుదుచ్చేరిలో రేడియో స్టేషన్ ఏర్పాటు చేస్తానన్న తన వాగ్దానాన్ని నెరవేర్చుకున్నానని కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర రేడియో ప్రసారాల సహాయమంత్రి శ్రీమతి నందినీ సతపతి అన్నారు. ఈ కేంద్రం పుదుచ్చేరి సజలకు విద్య, వినోదం, సమాచారాలను పంపిణీ చేస్తుందన్న ఆశాభావాన్ని ఆమె వెలిబుచ్చారు.

ఆరవంద ఆక్రమం చేసిన కృషిని చేయనున్న కృషిని ఆమె కొనియాడారు.

ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహించిన గోవా లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. ఖేలమ్, పుదుచ్చేరి గురించి దేశంలోని ఇతర ప్రాంతాలవారికి సరియైన సమాచారాన్ని ఇవి వరకటికంటే ఎక్కువగా తీసుకోగల కేంద్రం అందించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. ఓ. హెచ్. షరూక్ మాట్లాడుతూ పుదుచ్చేరి ఒక అంతర్జాతీయ పట్టణం అన్న అభిప్రాయాన్ని ఈ రేడియో కేంద్రం కలిగించాలనీ, వారా కొత్తపాటైనా తెలుగు, మళయాళంలో ప్రసారాలు జరగాలనీ అన్నారు. ఫ్రెంచిభాషలో కూడా ప్రసారాలుండాలన్నారు.

రు. 7 లక్షల ఖర్చుతో నిర్మించబడిన ఈ కేంద్రం ఈ సాయంత్రం 5.30 గంటలకు ప్రసారాలు ప్రారంభించింది. ఈ కేంద్రం 750 కిలో సైకిల్స్ అనగా 400 మీటర్ల మీద కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది.

పురపాలక గ్రాంట్ల సంఘాల ఏర్పాటు

పురపాలక సంస్థల సమావేశం సిఫార్సు

తిరువనంతపురం, సెప్టెంబరు 23

పురపాలక సంస్థలకు కేంద్రం సహాయం చేసే నిమిత్తం విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం విధానంలోనే పురపాలక గ్రాంట్ల సంఘాన్నొకదాన్ని కేంద్రంలో స్థాపించాలని పురపాలక సంస్థల అఖిల సమావేశం సిఫార్సు చేసింది.

ఈ సమావేశం నేటితో పూర్తయింది. ఈ రెండు రోజుల సమావేశానికి కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.

స్థానిక పరిపాలనలో నిజాయితీ, శుభ్రత, ఆరోగ్యం తదితర విషయాలకు ఆర్థిక అవసరాలను పరిశీలించే నిమిత్తం, వల్లెల నమూనాల సంబంధాల సంఘం చేసిన సిఫార్సులను అమలుజరిపి పురపాలక ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేయాటానికి రాష్ట్రాలు సత్వర చర్యలు తీసుకోవాలని సంఘం కోరింది.

పట్టణ పరిపాలనలో రాష్ట్రాలు పన్నులపైనే ఆధారపడే విధానంవల్ల సమావేశం తనవిధానాన్ని వ్యక్తం చేసింది.

ఇండోర్ లో ప్రశాంత స్థితి

ఇండోర్, సెప్టెంబరు 24

నిన్న విద్యార్థుల ఆందోళనలతో కలవరం చెందిన ఇండోర్ నగరం ప్రస్తుతం ప్రశాంతంగా వుంది. ఈ ఉదయం 6 గంటలనుండి కర్ఫ్యూ ఎత్తివేశారు.

సియాగంజ్ ప్రాంతంలో కొంతమంది పోలీసులు ఒక విద్యార్థిని కొట్టడం మినహా పట్టణంలో గతరాత్రి ఎటువంటి సంఘటనలు జరగలేదు. విద్యార్థిని కొట్టినందుకు ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను అరెస్టు చేశారు. మిగతావారి గుర్తింపుకోసం మాజిస్ట్రేట్ ప్రయత్నిస్తున్నారు.

60 మంది పోలీసులతోసహా 75 మంది గాయపడ్డారని పోలీసులు తెలుపుతున్నారు. గాయపడిన వారిలో జిల్లా మాజిస్ట్రేటు, పి. ఎస్. పి. ప్రత్యేక పోలీసుల అధికారి వున్నారు.

30 మంది విద్యార్థులతోసహా 100 మందిని ఇంతవరకూ పోలీసులు అరెస్టు చేశారు.

మణిపూర్‌లో కాంగ్రెసు సంకటావస్థ

ఢిల్లీకి విన్నపం

ఇంఫాల్, సెప్టెంబరు 23

మణిపూర్‌లో కాంగ్రెసు పరిస్థితి విషమిస్తున్నదని, కనుక కాంగ్రెసు అధిష్ఠానవర్గం వెంటనే తన ప్రతినిధిని ఇక్కడికు పంపించి, కాంగ్రెసు తిరుగుబాటు దారులతో రాయబారాలు జరిపించాలని కోరుతూ మణిపూర్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఢిల్లీకి టెలిగ్రామ్ పంపించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రతినిధి ఇక్కడికు రావడం అవశ్యమైన కోర్టీ కాంగ్రెసు పరిస్థితి మరింత విషమించగలదని ఆయన తన టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు.

ప్రత్యేక రైళ్ళలో వినోద యాత్రలు

హైదరాబాద్, సెప్టెంబరు 23

ప్రజాపోర సంబంధాల శాఖ వారు 600 మందితో ఒక ప్రత్యేక రైలును, వినోద యాత్రల పెంపుదల కృషిలో భాగంగా కాశ్మీర్‌కు నడుపుతారు. ఈ యాత్ర అక్టోబరు 20 న ప్రారంభమవుతుంది. ఈ యాత్రకు ప్రతివ్యక్తికి రు400 ఖర్చవుతుంది. ఇందులో రైలుచార్జీలు భోజన, వసతి ఖర్చులు కూడా కలిసే వుంటాయి. ఈ యాత్రలో డల్హౌసీ, ధర్మశాల, లూధియానా, ఢిల్లీ, ఆగ్రా మొదలైన ప్రదేశాలను కూడా చూపిస్తారు.

హైదరాబాదులో జరిగిన ఒక పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రజా పోర సంబంధాల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ పై విషయం తెలియజేశారు.

తమకు నిర్వహిస్తున్న మొదటియాత్ర ఇదేనని, ఈ పథకం ప్రోత్సాహకరంగానే వుందనీ, ఈ యాత్ర విజయవంతమైతే పాత్రికేయులకూ, విద్యార్థులకూ, కార్మికులకూ త్రీలకూ తగ్గింపు ధరలతో యాత్రలను ఏర్పాటు చేస్తామనీ, ఈ యాత్రకు తగ్గింపు ధరలు లేవనీ శ్రీ కొండా లక్ష్మణ్ తెలియజేశారు.

ఎపిఆర్ నుండి రెండు ప్రత్యేక ఎయిర్ కండిషన్డ్ బస్సులను కూడా వినోదయాత్రల అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని అయన అన్నారు. బస్సు ఖరీదు రు 1,25,000, దీంలో 40 మంది ప్రయాణం చెయ్యగలదు. దేశంలో ఇప్పుడు ఇటువంటి బస్సులు 14 నడిచేస్తున్నాయి.

ఇండోర్ విద్యార్థుల అల్లరులపై విచారణ

ఇండోర్, సెప్టెంబరు 24

గత రెండురోజులుగా ఇండోర్‌లో విద్యార్థులు జరిపిన కొర్కెల్ల పర్వాలపై విచారణ జరిపే బాధ్యతను మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇండోర్ డివిజనల్ కమిషనర్‌కు అప్పగించింది.

ఈ విషయాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గోవిందనారాయణ్ శాస్త్రి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

వారం రోజులలోగా వివేదిక సమర్పించాలని కూడా ప్రభుత్వం డివిజనల్ కమిషనర్‌ను ఆదేశించింది.

తొలి వార్తలు

ఇండోర్, సెప్టెంబరు 23

శాంతికి భంగకరంగా వ్యవహరించినందు వ్యతిరేక కక్షులపై తీవ్రమైన చర్య తీసుకోనుంటామని మధ్య ప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, హోం మంత్రి శ్రీ వీరేంద్ర కుమార్ సకేనా నేడు ఒక పత్రికా ప్రకటన చేశారు.

నేటి ఉదయం వైద్య కళాశాలవైపు వెళుతున్న గుజరాతీకళాశాల విద్యార్థులను నిహత్తడియువద్ద ఆపివేశారనీ, దాంతో విద్యార్థులు తిరగబడ్డారనీ పోలీసులు తెలియజేశారు.

పోలీసులపై విద్యార్థులు రాళ్ళతో దాడి చేశారనీ, పోలీసు కమిషనర్‌కు, 48 మంది పోలీసులకుదెబ్బతగిలాయనీ తెలియజేశారు.

ఇండోర్ మునిసిపాలిటీ ప్రాంతంలో వారం రోజుల వరకు బహిరంగ సభలు, ప్రదర్శనలు జరపరాదని జిల్లా అధికారి వెంటనే విషేధ పుత్రకను జారీచేశారు. సాయంత్రం 6 గంటల వరకు 65 మంది వ్యక్తులని 16 మంది విద్యార్థులని అరెస్టుచేశారు.

రాజమాత విజయరాజే ప్రకటన

పట్టణంలో శాంతి పరిస్థితులను కాపాడేందు ప్రభుత్వంతో విద్యార్థులు, వారి తోటివారు, ఉపాధ్యాయులు సహకరించాలని రాజమాత విజయరాజేసింధియా విజ్ఞప్తి చేశారు.

ప్రజల వాంఛలను నెరవేర్చడానికి ప్రజల సహకార విశ్వాసాలతో సంయుక్త విధానాన్ని ప్రభుత్వం అధికారంలోకి వచ్చినదనీ అందుచేత పట్టణంలో శాంతికి భంగకరమైన ఎట్టి చర్యలుజరగరాదు అనుచిత్తిచేశారు.

నేడు జరిగిన పరిణామాలు చాలా సిగ్గుచేటైనవనీ, సంఘ వ్యతిరేకశక్తులపై తీవ్రమైన చర్య తీసుకోవాలనీ యస్. యస్. పి. కమ్యూనిస్టుపార్టీ, జనసంఘ్, నాగరిక్ సమితి ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి.

ఇక్కడ జరిగిన పరిణామాలపై సమీక్ష జరపడానికి డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రకుమార్ సకేనా, విద్యామంత్రి ధర్మపాల్ గుప్తా, ఆరోగ్యమంత్రి డాక్టర్ ఆర్. సి. రాయ్ హాజరయ్యారు.

రాష్ట్రపతితో భేటీకి మణిపూర్ ప్రతిపక్ష శాసనసభ్యుల నిర్ణయం

ఇంఫాల్, సెప్టెంబరు 23

32 మంది సభ్యులగల మణిపూర్ శాసన సభలో ఐక్య సంఘటన ఎక్కువకి మెజారిటీ ఉన్నదని నిరూపించేందుకు, శాసన సభలోని ఐక్య సంఘటన నేతలు 17 మంది సభ్యులు రాష్ట్రపతి హౌస్ హాన్సేస్ ఎదుట హాజరు కావలసిన నేడిక్కడ తెలియజేయబడింది. ఐక్య సంఘటనకు చెందిన శాసన సభ్యుల సాధ్యమైనంత త్వరలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళనున్నారు.

శాసన సభలో ఐక్య సంఘటన సభ్యులకి మెజారిటీ ఉన్నప్పటికీ, మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసేందుకు ఛీఫ్ కమిషనర్ ఐక్యసంఘటనకు సమయాన్ని ఆహ్వానించనందున, కేంద్ర ప్రభుత్వ జోక్యానికు సర్వత్రా విమర్శించేందుకు ఐక్య సంఘటన తరఫున ఇద్దరు సభ్యులను ఢిల్లీకి పంపే పథకాన్ని పరిమించుకున్నదని నేడిక్కడ ఐక్యసంఘటన పక్షం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో 10 లక్షల టన్నుల ధాన్య సేకరణ

హైద్రాబాద్ సమావేశం నిశ్చయం

హైదరాబాద్, సెప్టెంబరు 24

రాష్ట్రంలో ధాన్య సేకరణ విధానవిషయమై నిన్న హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో 10 లక్షల టన్నుల ధాన్యం సమకూరేలా అని నిర్ణయించారు. తొలివార్తలు నిన్న యిచ్చాం. సం॥

సేకరించ సంకల్పించిన 10 లక్షల టన్నులలో 6 లక్షల టన్నుల కొరకు రాష్ట్రాలకు పంపి మిగతా 4 లక్షల టన్నులు నిల్వ చేసివుంచి అత్యవసర పరిస్థితులలో విడుదల చేస్తాం. 1968 అక్టోబరు 31 లోపల ఈ ధాన్యాన్ని సేకరిస్తాం. 1968 జనవరి మాసాంతానికి మొదటివంటి నుండి 7 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలనీ, అలాగే మిగతా మూడు లక్షల టన్నుల ధాన్యం, 1968 అక్టోబరు మాసాంతానికి రెండవ పంటనుండి సమకూరేలా చేయాలని ఈ సమావేశం సూచించింది.

5 ఎకరాలలోపు తూములు సాగుచేసుకునే చిన్న చిన్న వ్యవసాయ పొలాలపై లెవీనుండి మినహాయింపులని ఈ సమావేశం సూచన చేసింది. కొంతమంది ఈ మినహాయింపును 10 ఎకరాలవరకూ పెంచాలని సూచించినట్లు తెలుస్తున్నది.

ఉత్పత్తిదారులకు కనీసధర యివ్వాలనీ, కంట్రోలు ధరకు విక్రయించాలనే విధానం యిప్పుడు అంతచేయాలని ఈ సమావేశం సూచన చేసింది.

నిర్ణీతమైన ధరలకు ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మడానికి ప్రతి మిల్లుయొక్క శక్తి ఆధారంగా ఎంత సేకరించాలన్నది నిర్ణయించాలని సూచన చేసింది.

మిల్లులలో ఉత్పత్తిచేసే ధాన్యం మొత్తం మీద కలెక్టర్ ఆజమాయిషీ వుండాలి. ఇలా ఆజమాయిషీ వుంటే, అవసరం అనుకున్నపుడు ధరలు చేయాలనికూడా మిల్లర్లను కలెక్టర్లు కోరగలరని సమావేశం సూచించింది.

సమావేశానికి 20 మంది శాసనసభ్యులు హాజరయ్యారు. వీరిలో ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్ సభ్యులు వున్నారు.

వీరిలో కమ్యూనిస్టుపక్ష ఉపనాయకుడు, శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు, మార్క్సిస్టు పక్ష నాయకుడు శ్రీ నాగిరెడ్డి, శ్రీ కాకా రామారావు, శ్రీ రత్నసభాపతి (డి. యస్) శ్రీ వనిలాల గోపాల కృష్ణయ్య, (ఇండి) శ్రీ వెంకటేశం (ఇండి) శ్రీమతి జె. ఈశ్వరీబాయి, (సిపిఐ) శ్రీరంగోపాలరెడ్డి, శ్రీచంద్రశేఖరరెడ్డి, శ్రీరాములు శ్రీవాసుదేవరావు, శ్రీరామ్మోహనరావు (కాంగ్రెస్) శ్రీ దొడ్డారావు వున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎత్తేక ఆహార మండలంగా కొనసాగాలని ఈ సమావేశం నిర్ణయించింది. సరిహద్దులు మూసివేయాలనీ రాష్ట్రంలోవున్న అంశాలు తొలగించాలని నిర్ణయించింది.

ధాన్య సేకరణ చేసే కేంద్రాలు సమీపాన భారత ఆహార కార్పొరేషన్ నిర్ణయించాలనీ, ఉత్పత్తి కేంద్రానికి యీ కేంద్రాలు 10 మైళ్ళ కంటే ఎక్కువ దూరం వుండగూడదనీ, సేకరణ కేంద్రాల వద్దనే కార్పొరేషన్ ఎక్కువ రూపంలో యివ్వాలని సమావేశం నిర్ణయించింది.

ఆందోళనోద్యమ ఉధృతికి కేరళ ఇంజనీర్ల నిర్ణయం

తిరువనంతపురం, సెప్టెంబరు 23

పని నిలుపుదల కార్యక్రమాన్ని రద్దు చేసుకొని పని మానుకోవడం ప్రారంభించేందుకు, కేరళ ప్రభుత్వం ఇచ్చిన మూడు రోజుల గడువును, తిరస్కరించి కేరళ ఇంజనీర్లు తమ ఆందోళనోద్యమాన్ని యథావిధిగా కొనసాగిస్తున్నారు.

ప్రభుత్వం పెట్టిన మూడురోజుల గడువు నేటితో ముగిసింది. తాము ఆందోళనోద్యమాన్ని మరింత తీవ్రం చేస్తామని ఇంజనీర్లసంయుక్త కార్యవర్గం సమితి నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నది.

నోమూవారం నుండి రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం గేటువద్ద నిరాహారదీక్షను ప్రారంభిస్తామని వారు ఆ ప్రకటనలో చెప్పారు.

ఢిల్లీ పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

గత నాలుగురోజులుగా సమ్మె చేస్తున్న ఢిల్లీ పాలిటెక్నిక్ విద్యార్థులు నేడు కళాశాల ఆవరణలో సభలు తలపెడుతూ, కిటికీలు మరమ్మత్తు ఆస్తి పాస్తులకు నష్టం కల్గించారని, ఆవరణలోవున్న ఒక పాకను తగులబెట్టారని అధికారులు చెప్తున్నారు.

పాలిటెక్నికల్ కళాశాలలోని 1500 మంది విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

కళాశాల ఆవరణ వెలుపల పోలీసులను పెద్ద సంఖ్యలో మోహరించారు.

విద్యార్థి ప్రదర్శకులు నగరంలో ఊరేగింపు జరిపేందుకు ప్రయత్నించగా నగరంలో సభలు, సమావేశాలు, ఊరేగింపులపై నిషేధం ఉన్నదని, కనుక విద్యార్థి ప్రదర్శనలు కళాశాల ఆవరణలోనే పరిమితంచేయాలని పోలీసు అధికారులు విద్యార్థులకు హెచ్చరిక చేశారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె ఇప్పుడు పరిమాణంలో సూచనలు లేవని వార్త తెల్పుతున్నది.

ఇనుప విధంగా లేనందుకే పాకశాలను, సంతృప్తికరమైన భోజనాన్ని విద్యార్థులు కల్పించవలసిందిగా డిమాండ్ చేస్తూ విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

జోర్డాన్‌కు అమెరికా రుణాల పునరుద్ధరణ

అమ్మాన్, సెప్టెంబరు 23

జోర్డాన్‌కు అమెరికా ఆర్థిక సహాయం కొనసాగించబడుతుందనే హామీ లభించింది అని నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

పూర్వం వలెనే యికముందు కూడా అమెరికా సాయం జోర్డాన్‌కు 2 కోట్ల 70 లక్షల డాలర్ల మేరకు యిస్తుందని అమెరికా రాయబారి నేడు యిక్కడ జోర్డాన్ ప్రభుత్వానికి అధికారికంగా తెలియజేశారు. ఈ సంవత్సరము యిచ్చే ఋణంలో 15 లక్షల డాలర్లు మొత్తం అందజేశారు.

ఈ సంవత్సరం జూన్‌లో అరబ్బు-ఇజ్రాయిల్ యుద్ధం దశలో అమెరికా జోర్డానుకు తన సహాయం నిలిపివేసిన విషయం పాఠకులెరిగినదే.

నైజీరియా ఫెడరల్ ప్రభుత్వ సేనల పురోగమనం

లాగోస్, సెప్టెంబరు 23

నైజీరియా ఫెడరల్ ప్రభుత్వసేనలు నేడు కీలకమైన వాలీపోరు కైవసం చేసుకున్నట్లు వార్తవచ్చింది.

ఫెడరల్ ప్రభుత్వసేనలు పురోగమిస్తున్నకొద్దీ పెక్కు కీలకప్రాంతాలను ఇమో రాష్ట్రంనుండి స్వాధీనం చేసుకున్నట్లు ఫెడరల్ ప్రభుత్వ సమాచార శాఖ కమిషనర్ నేడిక్కడ ప్రకటించారు.

జాన్సన్ యుద్ధోన్మాదం వియత్నాంలో గట్టిగా నిలబడాలి బీరాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 22

ఆగ్నేయాసియాలో కమ్యూనిజాన్ని నిరోధించేందుకు వియత్నాంలో అమెరికా దృఢంగా నిలబడుతుందని జాన్సన్ నేటి రాత్రి అన్నారు. వియత్నాంలో అమెరికా గనుక గట్టిగా నిలబడకపోతే మూడో ప్రపంచ యుద్ధం రావచ్చునన్నారు.

వియత్నాంలో అమెరికా చెల్పించే మూల్యం వృథాదనీ 1940 లో యూరప్‌లో, 1950 లో కొరియాలో అమెరికా ఇటువంటి మూల్యాన్ని చెల్లించిందని చెప్పారు.

అయితే వియత్నాంలో చెల్పించే మూల్యం చెల్లించదగ్గదేనా అనేదే ప్రశ్నలకు ఇప్పుడు గనుక వియత్నాంలో కమ్యూనిజాన్ని నిరోధించలేకపోతే వియత్నాంలో అమెరికా వెనక్కు తగ్గితే ముందు ముందు అమెరికా చెల్లించాల్సిన మూల్యం చాలా హెచ్చుగా వుంటుందని అయన అన్నారు.

"వియత్నాంలో మనం చెల్పించుతున్న మూల్యం తక్కువ పేమీ కాదు, అదినాకు తెలుసు. అ

రేడియో

మంగళవారం సెప్టెంబరు 26
శక 1889 ఆశ్వయుజ 4

విజయవాడ

357.1 (340 కిలోసై.)

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం. ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారుధరలు. 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా: 7.15 మొట్టదొడ్డి సత్యవతి - గ్రాంథం; 7.45 సంగీతశిక్షణ జానియర్‌కు. 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ఎస్. ఎస్. రామకృష్ణశాస్త్రి - వయొలిన్; 9.00 ప్రసార సమాప్తి.

11.45 హై. రిలే 12.05 సమాప్తి.

మధ్యాహ్నం. 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి. 1.30 అం వా: 1.40 హి. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 చిత్ర తరంగిణి; 2.10 హైద్రాబాద్ వలె; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం - పురాణ కాలక్షేపం. భారతము నుండి; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం; 6.25 ప్రకటింపబడును; 6.30 ఎంటర్‌టైనులు; 7.00 తె. వా. 7.15 హై. రిలే; 7.30 హి. రిలే 7.45 చిత్ర తరంగిణి. 8.00 ఉత్తరాలు జవాబులు; 8.15 ఎత్తు విద్యాలయాల సమస్యలు. విద్యార్థులలో క్రమశిక్షణ ప్రసంగం. 8.30 న్యూస్ రీల్; 8.40 వ్రాడెక్ సుంగ పంగిక్. 9.00 అం. వా: 9.15 ఎల్లి నుండి రిలే; 9.30 శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారిపై ప్రత్యేక సంచికా కార్యక్రమం - ఆయన శతవర్ష జన్మదినోత్సవసందర్భములు; 10.30 అం. వా: 10.35 జన గణ మన ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం. మంగళ ధ్వని - కార్యక్రమ వివరణ. 6.10 భక్తి రంజని; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్య గోష్ఠి; 7.00 తె. వా: 7.15 విజయవాడ వలె; 7.45 సుగమ సంగీతం; 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 విజయవాడ వలె; 9.00 ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు. మాగజైన్ కార్యక్రమం - విద్యార్థులు పంపిన రచనలు; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వి. రిలే; 1.30 అం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - గానసుధ. 2.10 ఉన్నత పాఠశాలలకు - ఇంగ్లీషు పాఠము 10 వ తరగతికి; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడ వలె; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాం. వా ఉర్దూ; (హైదరాబాద్. కడపటి మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా: 7.15 శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి శతవర్ష జన్మదినోత్సవ కార్యక్రమం: 7.20 విరామ సంగీతం 7.30 రేడియో వార్తావాహిని; 7.45 శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం - ఆయన రచనలు - ప్రసంగం; 7.55 విరామ సంగీతము; 8.00 మీరు కోరిన పాటలు; 8.30 న్యూస్ రీల్; 8.40 విరామసంగీతం; 8.45 అంగం; 9.00 అం. వా. 9.15 ఢిల్లి నుండి రిలే; 9.30 వి. రిలే; 10.30 అం. వా. 10.35 హిం.వా: 10.40 వాతావరణసూచన - జన గణ మన ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసై)

సాయం 5.30 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రం సాయం 5.30 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసై.)

సాయం 5.30 నుండి రాత్రి 10 40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలోసై.)

మధ్యాహ్నం: 2.00 జానకి అయ్యర్ - గాత్రం; 2.10 ఉ.వా: 2.20 కన్నడ పాటలు. 2.30 స్త్రీల కార్యక్రమం - హిందీ 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 మరాటీ శ్రోతలకు; 8.30 డి. ఆర్. పార్వతీకర్; 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

411.3 మీ. (1420 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 అం.వా: 6.45 సంగీత వ్యాఖ్య; 7.00 తె. వా: 7.15 సంగీత సుధారి; 7.30 సంధ్యావందనం శ్రీనివాసరావు - గాత్రం; 8.00 అం. వా 8.15 ప్రసార సమాప్తి.

(సాయంత్రం 5.30 నుండి 6.45 వరకు 60.98 మీటర్లపై గూడా)

సాయంత్రం 5.30 అంగ్లం; 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ తెయిదిగళ్; 6.15 విరామ సంగీతం; 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్యవార్తలు; 6.45 వాద్య సంగీతం; 7.00 తె. వా. 7.15 'విలకము ర్తి వారి ప్రతిభ' - శరవర్ష జన్మదినోత్సవ సందర్భముగ ప్రత్యేక ప్రసంగం; 7.25 శ్రోతల వరదయం; 7.30 చిత్రగానం; 8.00 ఏస్. రాజాబాబ్ - గాత్రం; 8.31 న్యూస్ రీల్; 8.45 విరామ సంగీతం; 8.45 వాద్య సంగీతం; 9.00 అం. వా. 9.15 ఢిల్లి నుండి రిలే, 9.30 అంగ్లం; 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన. ప్రసార సమాప్తి.

దక్షిణ మండల రంజీ ట్రోఫీ క్రికెట్:

హైద్రాబాదు 117 కు ఆలవుట్ మైసూరుచే 5 వికెట్లనష్టానికి 39

హైదరాబాదు, సెప్టెంబరు 23

నిన్న నిజామ్ జిమ్ఖానా గ్రౌండ్సులో ప్రారంభమైన మూడు రోజులాటు హైదరాబాదు, మైసూరు జట్టుకు మధ్య జరిగిన దక్షిణ మండల రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో నిన్న ఆట ఆఖరయ్యే సమయానికి మైసూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 37 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంతకు ముందు హైదరాబాదు తన మొదటి ఇన్నింగ్స్‌లో 117 పరుగులకు అంతా అవుట్ అయ్యారు. నిన్నటి రోజాను స్పిన్ బవుల్సు రోజుగా చెప్పవచ్చును. నిన్న మొత్తం 15 వికెట్లు నష్టపడగా 156 పరుగులు మాత్రమే నాటింబడాయి

మైసూర్ జట్టు కెప్టెన్ సుబ్రహ్మణ్యం టాస్ గెల్చి మొదట కుదిసిన వర్షం వల్ల వికెట్ బవుల్సుకు అనుకూలంగా వుండాలన్న తలంపుతో హైదరాబాద్ జట్టును బాట్ చేయవలసిందిగా కోరాడు. అబిద్ అలి కృష్ణమూర్తి లు బాటింగ్ ప్రారంభించారు. అయితే మైసూర్ బవుల్సు వై. వి. ఎపేల్ తన మొదటి బంతిలోనే అబిద్ అలీ అవుటు చేశాడు. ఈ ఎదురు దెబ్బ నుండి హైదరాబాదు కోలుకోలేదు. ప్రసన్న తన అద్భుతమైన బవులింగుతో హైదరాబాద్ బాట్స్‌మన్‌ను కలవరపర్చాడు. అతను మొత్తం 4 వికెట్లను తీసుకున్నాడు. ప్రసన్నకు తోడుగా కె. జి. సురేష్ నలిచి 3 వికెట్లను సాధించాడు. వీరిద్దరి స్పిన్ బవులింగు వాటికి హైదరాబాదు తట్టుకోలేకపోయింది. 5 వ వికెట్లకు మాత్రం కెప్టెన్ జయసింహ ఏబోడీలు కొంత నతిమటన యిచ్చారు. వారిద్దరూ 70 నిమిషాలలో 53 పరుగులు సాధించారు. హైదరాబాదు జట్టులో ఎక్కువ స్కోరు వహీద్ యార్‌ఖాన్ చేశాడు. ఇతడు 29 పరుగులు నాటించి అవుటు కాలేదు. జయసింహ 24 పరుగులు, ఎబోడీ 26 పరుగులు సాధించారు. హైదరాబాదు జట్టు మొత్తం 117 పరుగులకు అవుటయ్యింది.

అయితే తరువాత తన మొదటి ఇన్నింగ్సులో మైసూరు జట్టు కూడా ఏమీ ఎతిక కనబర్చ లేకపోయింది. నిన్న ఆట ఆఖరయే సమయానికి మైసూరు జట్టు 5 వికెట్ల నష్టానికి 39 పరుగులు మాత్రమే చేయగలిగింది. హైదరాబాదు బవులు అబిద్ అలీ అద్భుతంగా తన స్పిన్ బవులింగును చేశాడు మైసూరు నష్టపడిన 5 వికెట్లూ ఇతనికే రావలసివుంది. అయితే దురదృష్టవశాత్తు అతన 2 వికెట్లను మాత్రమే పడగొట్టగలిగాడు. ఇంతవరకూ మైసూరు జట్టులో సుబ్రహ్మణ్యం మాత్రమే 14 పరుగులతో పెద్ద స్కోరరు. వై.వి. ఎపేల్ ఏమీ స్కోరు చేయకుండా అవుటుకాలేదు.

ఆసియా బాస్కెట్ బాల్ పోటీలు

3 వ సారి వరుసగా భారత్ పరాజయం

సియోల్ (దక్షిణకొరియా) సెప్టెంబరు 23

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో జరుగుతున్న 10 దేశాల ఆసియా బాస్కెట్ బాల్ పోటీలలో భారతదేశం వరుసగా మూడవసారి వోడిపోయింది. ఫిలిప్పైన్స్ జట్టు వరుసగా మూడవసారి గెలిచింది. భారత్‌ను ఫిలిప్పైన్స్ 111.63 గోలులతో వోడించింది. ఆట సగరాగానికి స్కోరు 53.26 గోలులు

కృష్ణాజిలా ఆటల పోటీలు

బందరు, సెప్టెంబరు 22

కృష్ణాజిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్‌వారి ఆటల పోటీలలో వరుసగుండాలు సెప్టెంబరు 24 న విజయవాడ కృష్ణా బారేకి పెద్ద ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతాయని జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణగారు ప్రకటిస్తున్నారు.

సెప్టెంబరు 30 న నెహ్రూ మైదాన్ (సి. డబ్ల్యు. డి) గ్రౌండ్స్ విజయవాడలో మిగతా పోటీలు జరుగుతాయి. పురుషులు (18 సంవత్సరాల పైన) సీనియర్లు (18 సంవత్సరాల లోపు) జూనియర్లు (14 సంవత్సరాల లోపు) బాలికలు (16 సంవత్సరాలలోపు) పాల్గొనవచ్చు)

ఇతర క్రీడా వార్తలు

అహ్మదాబాద్, సెప్టెంబరు 23

గుజరాత్ బొంబాయి జట్లకు మధ్య అహ్మదాబాద్‌లో నిన్న ప్రారంభమైన పశ్చిమ మండల రంజీ ట్రోఫీ క్రికెట్‌పోటీలో గుజరాత్ జట్టు నిన్న ఆట ఆఖరయ్యేసరికి తమ మొదటి ఇన్నింగ్సులో 272 పరుగులకు అంతా అవుటయ్యారు నారీకంట్రాక్టర్ 50 పరుగులు నిరంజన్ షా తాత 53 పరుగులు చేశారు. ఎవరూ సెంచరీ అవుట్ కాకుండా 84 పరుగులు సాధించారు.

* * *

బొంబాయి విశ్వవిద్యాలయ ఆవరణలో జరుగుతున్న ఇండియా ఓపెన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో మొదటి స్థానం ఇవ్వబడిన ఫోదాలీకి, నంబర్ మోతా 16-21 21-16, 21-17, 7-21, 21-13 సెట్లలో వోడించారు.

* * *

తంత్రేజార్‌ను, స్పెయిన్ 4.0తో ఓడించి దేవిస్ కప్ టెన్నిస్ అంతరమండల పైనల్సుకు చేరుకుంది. ఇండియా, జపాన్ మధ్య జరిగే పోటీలో గెలిచిన వారితో స్పెయిన్ పైనల్సు ఆడుతుంది

విజయవాడలో క్రీడాకారుల అసోసియేషన్

విజయవాడ, సెప్టెంబరు 23

విజయవాడ పట్టణంలోని క్రీడాకారులు ఈమధ్యనే పిడిబ్లు. డి. గ్రౌండ్స్‌లో శ్రీ సి. హెచ్ శేషగిరిరావు అధ్యక్షతన సమావేశమై విజయవాడ క్రీడాకారుల అసోసియేషన్‌ను ఏర్పాటు చేయుచున్నారు

అసోసియేషన్ నిబంధనావళి రూపకల్పనకు శ్రీ చెన్నూరాటి శేషగిరిరావు అధ్యక్షులు కాగా, శ్రీ వేమూరి నాగేశ్వరరావు కన్వీనరుగాను ఒక అడ్‌హాక్ కమిటీని ఈ సమావేశం ఎన్నిక చేసింది. ఈ కమిటీలో 15 మంది సభ్యులున్నారు.

నిబంధనావళి తయారు చేయడానికి శ్రీయుతులు పి రాయన్న (లయోలా కళాశాల ఫిజికల్ డైరెక్టరు) వేమూరి నాగేశ్వరరావు, ఇ రాజగోపాల్ (ఆర్. టి సి మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

నేపాల్ గంజాయి పెద్ద ఎత్తున దొంగరవాణా

(ఐ సి ఏ విలేకరి)

లక్నో, సెప్టెంబరు 24

నేపాల్‌నుండి ఉత్తరప్రదేశ్, బీహారులకు గంజాయి దొంగరవాణా పెద్ద ఎత్తున సాగిపోతున్నది. ఈ దొంగరవాణా వ్యాపారంలో పోలీసు, తదితర ప్రభుత్వాధికారులకు కూడా భాగంవున్నట్లు తెలుస్తున్నది.

బీహారు సరిహద్దు గ్రామంలో ఈ మధ్య 20 మణుగుల దొంగ గంజాయి ఎట్టుకొన్నారు. అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీలో దొంగ గంజాయిని చేరవేస్తున్న ప్రభుత్వ వాహనాన్ని అధికారులు పట్టుకున్నారు.

ఈ గంజాయి దొంగ వ్యాపారానికి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, బస్తీ, బహరాయిచ్, గోండా పట్టణాలు, బీహార్‌లోని బక్సార్ పట్టణం ముఖ్యకేంద్రాలు.

లక్నో పోలిటెక్నిక్‌లో ఇటీవల ఢిల్లికి చెందిన ఒక స్టుడెంటర్‌కాయితో దాదాపు 10 లక్షల గ్రాముల దొంగగంజాయిని ఉత్తరప్రదేశ్ మత్తు పదార్థాల శాఖాధికారులు పట్టుకున్నారు ఎక్కువ బెంగాల్‌కు చెందిన మరొక అంబాసిడర్ కాయితో దాదాపు 2 లక్షల గ్రాముల గంజాయి దొరికింది

కట్నీ రాజ్యాలలో, ముఖ్యంగా అమిలి కాలో గంజాయికి గిరాకీ బాగా పెరగడంతో, ఈ దొంగ వ్యాపారంలోకి లక్షిదికారులు ప్రవేశించారు.

ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ లైసెన్సులు పొందిన గంజాయి షాపులలో ఈ దొంగ గంజాయిని నిల్వచేస్తున్నారు. కాన్పూరులోని ఒక షాపును సోదా చేయగా, 10 మణుగుల దొంగ గంజాయి పట్టుబడింది

సుల్తాన్‌పూర్‌ని మరొక షాపులో లక్ష గ్రాముల దొంగ గంజాయి దొరికింది. కాన్పూర్ కేసును మాఫీ చేయిస్తే రు. 20 వేలు లంచం యిస్తామని ఈ దొంగ వ్యాపారం సాగిస్తున్న లక్షిదికారి ముందుకు వచ్చాడు.

తూర్పు ఉత్తరప్రదేశ్‌లో అనేక లారీలను తిప్పుతున్న ఒక పెద్దలారీయజమాని ఇంటిలో పెద్ద మొత్తం దొంగ గంజాయి దొరికింది ఆ లారీ యజమానికి 2 సంవత్సరాల కఠినశిక్ష విధించారు.

ఈ దొంగవ్యాపారంలో భాగస్వాములైన ఒక సబ్ ఇన్‌స్పెక్టరునుఇటీవల అరెస్టుచేశారు. తరువాత అతనిని ఉద్యోగంనుండి బర్తరఫుచేశారు. అలాగే ఒక ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరు తొలగించారు

భారత, చైనా దేశాల మధ్య దొంగ రవాణాకు నేపాల్ కేంద్రంగా ఉపయోగపడుతున్నది

భారతదేశం నుండి ఆహార పదార్థాలు నేపాల్‌వైపు, చైనాకు చేరవేయబడుతున్నవి, చైనానుంచి వస్త్రాలు, వస్తువులు భారతదేశంలోకి రవాణా అవుతున్నాయి.

3 ఎ సారి వరుసగా భారత్ పరాజయం

సియోల్ (దక్షిణకొరియా) సెప్టెంబరు 23

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో జరుగుతున్న 10 దేశాల ఆసియా బాస్కెట్ బాల్ పోటీలలో భారతదేశం వరుసగా మూడవసారి వోడిపోయింది. ఫిలిప్పైన్స్ జట్టు వరుసగా మూడవసారి గెలిచింది. భారత్‌ను ఫిలిప్పైన్స్ 111.63 గోలులతో వోడించింది. ఆట సగరాగానికి స్కోరు 53.26 గోలులు

కృష్ణాజిలా ఆటల పోటీలు

బందరు, సెప్టెంబరు 22

కృష్ణాజిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్‌వారి ఆటల పోటీలలో వరుసగుండాలు సెప్టెంబరు 24 న విజయవాడ కృష్ణా బారేకి పెద్ద ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతాయని జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణగారు ప్రకటిస్తున్నారు.

సెప్టెంబరు 30 న నెహ్రూ మైదాన్ (సి. డబ్ల్యు. డి) గ్రౌండ్స్ విజయవాడలో మిగతా పోటీలు జరుగుతాయి. పురుషులు (18 సంవత్సరాల పైన) సీనియర్లు (18 సంవత్సరాల లోపు) జూనియర్లు (14 సంవత్సరాల లోపు) బాలికలు (16 సంవత్సరాలలోపు) పాల్గొనవచ్చు)

ఇతర క్రీడా వార్తలు

అహ్మదాబాద్, సెప్టెంబరు 23

గుజరాత్ బొంబాయి జట్లకు మధ్య అహ్మదాబాద్‌లో నిన్న ప్రారంభమైన పశ్చిమ మండల రంజీ ట్రోఫీ క్రికెట్‌పోటీలో గుజరాత్ జట్టు నిన్న ఆట ఆఖరయ్యేసరికి తమ మొదటి ఇన్నింగ్సులో 272 పరుగులకు అంతా అవుటయ్యారు నారీకంట్రాక్టర్ 50 పరుగులు నిరంజన్ షా తాత 53 పరుగులు చేశారు. ఎవరూ సెంచరీ అవుట్ కాకుండా 84 పరుగులు సాధించారు.

* * *

బొంబాయి విశ్వవిద్యాలయ ఆవరణలో జరుగుతున్న ఇండియా ఓపెన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో మొదటి స్థానం ఇవ్వబడిన ఫోదాలీకి, నంబర్ మోతా 16-21 21-16, 21-17, 7-21, 21-13 సెట్లలో వోడించారు.

* * *

తంత్రేజార్‌ను, స్పెయిన్ 4.0తో ఓడించి దేవిస్ కప్ టెన్నిస్ అంతరమండల పైనల్సుకు చేరుకుంది. ఇండియా, జపాన్ మధ్య జరిగే పోటీలో గెలిచిన వారితో స్పెయిన్ పైనల్సు ఆడుతుంది

విజయవాడలో క్రీడాకారుల అసోసియేషన్

విజయవాడ, సెప్టెంబరు 23

విజయవాడ పట్టణంలోని క్రీడాకారులు ఈమధ్యనే పిడిబ్లు. డి. గ్రౌండ్స్‌లో శ్రీ సి. హెచ్ శేషగిరిరావు అధ్యక్షతన సమావేశమై విజయవాడ క్రీడాకారుల అసోసియేషన్‌ను ఏర్పాటు చేయుచున్నారు

అసోసియేషన్ నిబంధనావళి రూపకల్పనకు శ్రీ చెన్నూరాటి శేషగిరిరావు అధ్యక్షులు కాగా, శ్రీ వేమూరి నాగేశ్వరరావు కన్వీనరుగాను ఒక అడ్‌హాక్ కమిటీని ఈ సమావేశం ఎన్నిక చేసింది. ఈ కమిటీలో 15 మంది సభ్యులున్నారు.

నిబంధనావళి తయారు చేయడానికి శ్రీయుతులు పి రాయన్న (లయోలా కళాశాల ఫిజికల్ డైరెక్టరు) వేమూరి నాగేశ్వరరావు, ఇ రాజగోపాల్ (ఆర్. టి సి మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

నేపాల్ గంజాయి పెద్ద ఎత్తున దొంగరవాణా

(ఐ సి ఏ విలేకరి)

లక్నో, సెప్టెంబరు 24

నేపాల్‌నుండి ఉత్తరప్రదేశ్, బీహారులకు గంజాయి దొంగరవాణా పెద్ద ఎత్తున సాగిపోతున్నది. ఈ దొంగరవాణా వ్యాపారంలో పోలీసు, తదితర ప్రభుత్వాధికారులకు కూడా భాగంవున్నట్లు తెలుస్తున్నది.

బీహారు సరిహద్దు గ్రామంలో ఈ మధ్య 20 మణుగుల దొంగ గంజాయి ఎట్టుకొన్నారు. అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీలో దొంగ గంజాయిని చేరవేస్తున్న ప్రభుత్వ వాహనాన్ని అధికారులు పట్టుకున్నారు.

ఈ గంజాయి దొంగ వ్యాపారానికి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, బస్తీ, బహరాయిచ్, గోండా పట్టణాలు, బీహార్‌లోని బక్సార్ పట్టణం ముఖ్యకేంద్రాలు.

లక్నో పోలిటెక్నిక్‌లో ఇటీవల ఢిల్లికి చెందిన ఒక స్టుడెంటర్‌కాయితో దాదాపు 10 లక్షల గ్రాముల దొంగ గంజాయిని ఉత్తరప్రదేశ్ మత్తు పదార్థాల శాఖాధికారులు పట్టుకున్నారు ఎక్కువ బెంగాల్‌కు చెందిన మరొక అంబాసిడర్ కాయితో దాదాపు 2 లక్షల గ్రాముల గంజాయి దొరికింది

కట్నీ రాజ్యాలలో, ముఖ్యంగా అమిలి కాలో గంజాయికి గిరాకీ బాగా పెరగడంతో, ఈ దొంగ వ్యాపారంలోకి లక్షిదికారులు ప్రవేశించారు.

ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ లైసెన్సులు పొందిన గంజాయి షాపులలో ఈ దొంగ గంజాయిని నిల్వచేస్తున్నారు. కాన్పూరులోని ఒక షాపును సోదా చేయగా, 10 మణుగుల దొంగ గంజాయి పట్టుబడింది

సుల్తాన్‌పూర్‌ని మరొక షాపులో లక్ష గ్రాముల దొంగ గంజాయి దొరికింది. కాన్పూర్ కేసును మాఫీ చేయిస్తే రు. 20 వేలు లంచం యిస్తామని ఈ దొంగ వ్యాపారం సాగిస్తున్న లక్షిదికారి ముందుకు వచ్చాడు.

తూర్పు ఉత్తరప్రదేశ్‌లో అనేక లారీలను తిప్పుతున్న ఒక పెద్దలారీయజమాని ఇంటిలో పెద్ద మొత్తం దొంగ గంజాయి దొరికింది ఆ లారీ యజమానికి 2 సంవత్సరాల కఠినశిక్ష విధించారు.

ఈ దొంగవ్యాపారంలో భాగస్వాములైన ఒక సబ్ ఇన్‌స్పెక్టరునుఇటీవల అరెస్టుచేశారు. తరువాత అతనిని ఉద్యోగంనుండి బర్తరఫుచేశారు. అలాగే ఒక ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరు తొలగించారు

భారత, చైనా దేశాల మధ్య దొంగ రవాణాకు నేపాల్ కేంద్రంగా ఉపయోగపడుతున్నది

భారతదేశం నుండి ఆహార పదార్థాలు నేపాల్‌వైపు, చైనాకు చేరవేయబడుతున్నవి, చైనానుంచి వస్త్రాలు, వస్తువులు భారతదేశంలోకి రవాణా అవుతున్నాయి.

ఎత్యోపియా పాలనలోనుండి బంగారం దొంగరవాణా పెద్దయెత్తున భారతదేశానికి జరుగుతున్నప్పటి నేపాల్ నుండి ప్రతిరోజు 10 లక్షల గ్రాముల దొంగ గంజాయి వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో 50 శాతం అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

గత సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలోని 3968 సీట్లలో పోటీ చేసిన అభ్యర్థులలో సుమారు 50 శాతం మంది తమ డిపాజిట్లను కోల్పోయారు.

పై అంశాలను ఎన్నికల కమిషన్ తెలియజేసింది. డిపాజిట్లు పోగొట్టుకున్న వారిలో అత్యధిక సంఖ్యకులు ఇండిపెండెంటు అభ్యర్థులు. లోగడ జరిగిన ఎన్నికలన్నిటిలో కూడా డిపాజిట్లు పోగొట్టుకోవడంలో వారిదే అగ్రతాంబూలం. లోక్‌సభకు 865 మంది ఇండిపెండెంట్లు పోటీచేయగా, 35 మంది మాత్రమే విజయం పొందారు. 747 మంది డిపాజిట్లు గల్లంతయ్యాయి

శాసనసభ సీట్లకు పోటీ చేసిన 3554 మంది ఇండిపెండెంటు అభ్యర్థుల్లో 376 మంది గెలవగా, 4,401 మంది డిపాజిట్లు గల్లంతయాయి.

ఇతర గుర్తింపబడిన పార్టీల తరపున 76 మంది అభ్యర్థులు లోక్‌సభకు పోటీ చెయ్యగా 37 మంది గెలిచారు, 16 మందికి డిపాజిట్లు పోయాయి. గుర్తింపబడిన పార్టీలు 15 సీట్లకు పోటీచేయ్యగా 6 సీటు గెలిచాయి. 7 సీట్లలో డిపాజిట్లు గల్లంతు అయింది

రాష్ట్ర శాసనసభల్లో గుర్తింపబడినపార్టీలు 602 సీట్లలో పోటీ చెయ్యగా 253 గెలిచాయి. 178 సీట్లలో డిపాజిట్లు పోయాయి గుర్తింపబడని పార్టీలు 224 సీట్లలో పోటీచేసి 75 సీట్లు గెలిచాయి 90 సీట్లలో డిపాజిట్లు కోల్పోయాయి

విజయవాడ వెల్‌కం హోటల్ కార్మికుని అక్రమ తొలగింపు

యజమాని దుశ్చర్య

విజయవాడ, సెప్టెంబరు 21

విజయవాడలోని వెల్‌కం హోటల్ యజమానులు ఈ నెల 20 న ఏ విధమైన కారణం లేకుండానే ఒక కార్మికుణ్ణి అక్రమంగా తొలగించారు

ఈ యజమాని కార్మికులపట్ల అనేక అక్రమ దర్యలకు పాల్పడుతున్నారు. కార్మికులకు వర్తింపజేయ్య ఇవ్వవలసిన జీతాలను 8 గంటల డ్యూటీని అమలు జరపకుండా 10, 12 గంటలు డ్యూటీ చేయించడం. కార్మికులకు మట్టిగెడ్డలు పనుగులున్న నియ్యం అన్నం పెట్టడం, సరిలయిన గృహవసతి సమకూర్చుక పోవడం జరుగుతున్నది.

ఈ యజమాని అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక అక్రమ దర్యలను ఎదుర్కొనుటకు, యూనియన్ ద్వారా పరిష్కరించుకొనుటకు ప్రయత్నిస్తున్న సందర్భంలో ఈ యజమాని కార్మికులపై అక్రమంగా పోలీసు కేసులు బనాయించడం జరుగుతున్నది.

లేబరుడిపార్టుమెంటువారు వెంటనే కలుగచేసుకొని కార్మికులకు న్యాయం కలిగించాలని విజయవాడ హోటల్ వర్కర్సు యూనియన్ డిమాండ్ చేస్తున్నది.

జాతీయ ఆహార పథకం

శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

తిరువనంతపురం, సెప్టెంబరు 23

సెప్టెంబరు 26.27 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశంలో జాతీయ ఆహార పథకం అవశ్యక తను గురించి మాట్లాడుతానని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ తిరోజు ఇక్కడ ప్రకటించారు.

ఆహార సమస్యా పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదనీ, ఇదివరకు ఏర్పాటుచేసిన దక్షిణ మండలం, ఏక రాష్ట్ర మండలం విధానాలవల్ల కేరళ రాష్ట్రం బాగా నష్టపడిందనీ ఆయన అన్నారు

'జాతీయ ఆహార పథకం'అంటే పెద్ద భూస్వాముల దగ్గరనున్న మిగులు ధాన్యాన్నంతటిని సేకరించటం. రైతు ముల్లులనీ, ఆహార ధాన్యాల బోను వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించటం. నిల్వదారులు, నల్లబజారు వర్తకుల మీద తీవ్రమైన చర్యలు తీసుకోవటం అని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

కొరత రాష్ట్రాలలో, మిగులు రాష్ట్రాల లోని పేదవర్గాలకూ నియ్యాన్ని ఉపకేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తన వాగ్దానాలను నిలుపుకోనందున కేరళ రాష్ట్రంలో ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నదని ఆయన అన్నారు

కేరళకు ధాన్యం సరఫరాయిన అంశాలు విధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దక్షిణ మండల ఆహార పథకాన్ని విఫలం చేసిందని ఆయన అన్నారు. అయితే పెద్ద భూస్వాములు నియ్యపు మిల్లు యజమానులు ఆంధ్ర ప్రభుత్వ పరోక్ష సహకారంతో తమ దొంగ రవాణా వ్యాపారాన్ని నిర్విఘ్నంగా కొనసాగించారని ఆయన అన్నారు.

వ్యవసాయ రంగానికి సహకార బ్యాంకులచే రు 600 కోట్లు రుణాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

వ్యవసాయ రంగానికి 1967-68 సంవత్సరంలో సహకార బ్యాంకులద్వారా రు 600 కోట్ల మేరకు అప్పులు మంజూరు చేయబడగలవని రిజర్వుబ్యాంకు అధికారులు అంచనా వేస్తున్నారు.

ధాన్య సేకరణకు అక్కడికక్కడే ధర చెల్లింపు

మద్రాసులో

తంజావూరు, సెప్టెంబరు 22

ఈసంవత్సరంలో సహకార సంఘాలు సేకరించిన ధాన్యానికోసం అక్కడికక్కడే ఉత్పత్తిదారులకు డబ్బు చెల్లిస్తారు. ఈవిధానం కనుపాయం వంట సూర్యకి అనంతరం తమ పనుల రుణగ్రస్తులనుంచి వారాల్సిన రుణాలను సహకార సంఘాలు వసూలు చేయవు

ఈ రెండు నివారణల ప్రోత్సాహకర పర్యవసానంగా సంఘాలను విడుదల చేయడానికి సహకార సంఘాలు ఎప్పుడు అవకాశం కలుగుతుందనిని ఆసందపడుతున్నది.

కేరళ ప్రభుత్వ మాస్టరు ప్లాను

మత్స్య పరిశ్రమాభివృద్ధికి

కాలికట్, సెప్టెంబరు 23

కేరళలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికి కేరళ ప్రభుత్వం ఒక మాస్టర్ ప్లానును ప్రతిపాదించింది

ఈ సంవత్సరాంతానికి మాస్టర్‌ప్లాను పై నివేదిక సమర్పించడమవుతుందని పిషరీస్ అధికారి శ్రీ ఎ. ఐ. జార్జి నేడు పత్రికల వారికి తెలియజేశారు. పై పథకాన్ని అమలు జరపడానికి 20 సంవత్సరాలు పడుతుందనీ, సుమారు రు. 400/ కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసుకున్నదని తెలియజేశారు.

నిరశనవ్రతం విరమణ

సాయుధదళ కార్యాలయ సిబ్బంది సంఘ కార్యదర్శి చే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

సాయుధ దళాల ప్రధాన కార్యాలయ సిబ్బంది సంఘ ప్రధాన కార్యదర్శి సెక్రటేరియట్ ఎదుట రెండు రోజులుగా చేస్తున్న నిరశన వ్రతాన్ని నేడు విరమించారు.

మంత్రివర్గ సంయుక్త సంప్రతింపుల సంఘంలో ప్రాతినిధ్యం యిచ్చే విషయం పరిశీలిస్త